W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

17-12-2025





## నేడు కూసుమంచిలో మంత్రి పొంగులేటి పర్యటన

### కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులను కలవనున్న మంత్రి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

04





## ప్రజా పాలనకు

# ప్రజల ఆశీర్వాదం


## విజన్-2047తో పెట్టుబడుల వెల్లువ

- దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం మనదే
- విద్యా, వైద్యంపైనే సర్పంచులు దృష్టి సారించాలి
- అభివృద్ధిలో గుజరాత్‌ను మించిన తెలంగాణ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం,మహా

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలనను ప్రజలు సంపూర్ణంగా ఆదరిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తున్న ప్రభంజనమే ఇందుకు తార్కాణమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. బుధవారం మధిర నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల అభినందన సభలో ఆయన ఉత్సాహభరితంగా ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని, పంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రజాస్వామిక పద్ధతిలో, ప్రశాంత వాతావరణంలో జరగడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.

02



## పల్లె పోరులో క్లైమాక్స్

- నేడే ఆఖరి అంకం.. హైటెన్షన్!
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 'తుది' తీర్పు ఎవరిదో?
- ఏజెన్సీ నుంచి మైదానం వరకు పోలింగ్ హీట్
- 4 లక్షల మంది తీర్పు.. వేల మంది అభ్యర్థుల భవితవ్యం

06



04

## సర్పంచ్‌లకు అన్ని విధాలా అండగా ఉంటా

సర్పంచ్ లకు అన్ని విధాలా అండగా ఉంటా అని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట రావు అన్నారు. గ్రామపంచాయతీలు అభివృద్ధి పదంలో పరిగెత్తాలి అంటే సర్పంచులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.



05

## గ్రామాలను అభివృద్ధి చేసి మంచి పేరు తీసుకరావాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గ్రామాలను అభివృద్ధి చేసి ప్రభుత్వానికి నూతన సర్పంచ్ లు మంచి పేరు తీసుకరావాలి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మణుగూరు ప్రజా భవన్‌లో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పినపాక, పాండురంగాపురం సర్పంచ్‌లు అరిగెల అలివేలు మర్యాద పూర్వకంగా కలిశారు.

# ప్రజా పాలనకు ప్రజల ఆశీర్వాదం

## విజన్-2047తో పెట్టుబడుల వెల్లువ

- దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం మనదే
- విద్యా, వైద్యంపైనే సర్పంచులు దృష్టి సారించాలి
- అభివృద్ధిలో గుజరాత్‌ను మించిన తెలంగాణ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**ఖమ్మం,మహా:** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలనను ప్రజలు సంపూర్ణంగా ఆదరిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తున్న ప్రభంజనమే ఇందుకు తార్కాణమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. బుధవారం మధిర నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల అభినందన సభలో ఆయన ఉత్సాహభరితంగా ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని, పంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రజాస్వామిక పద్ధతిలో, ప్రశాంత వాతావరణంలో జరగడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చారిత్రక విజయాన్ని నమోదు చేసిందని భట్టి విక్రమార్క కొనియాడారు. నియోజకవర్గంలోని 131 సర్పంచ్ స్థానాలకు గాను 90కి పైగా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం ఒక రికార్డు అని, 1983 తర్వాత ఈ స్థాయిలో విజయాలు సాధించడం ఇదే తొలిసారి అని ఆయన గుర్తుచేశారు. ఈ విజయదుందుభి వెనుక కాంగ్రెస్ కార్యకర్తల అద్భుతమైన పోరాట పటిమ దాగి ఉందన్నారు. పార్టీలకు అతీతంగా గెలిచిన ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రభుత్వం తరఫున నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమాన అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని డిప్యూటీ సీఎం వివరించారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం, 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ, మరియు గ్రామీణ ప్రాంతాల్లో 85 శాతం మందికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 8,600 కోట్లు చెల్లించిందని, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. అలాగే, రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ. 9,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'విజన్ డాక్యుమెంట్-2047' సత్ఫలితాలను ఇస్తోందని భట్టి పేర్కొన్నారు. ఈ డాక్యుమెంట్ విడుదలైన గంటల వ్యవధిలోనే రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయని తెలిపారు. 2047 నాటికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేశామని, ఎక్కడ ఆనకట్టలు కట్టాలి, ఎక్కడ పరిశ్రమలు, ఐటీ పార్కులు, బుల్లెట్ ట్రైన్లు ఏర్పాటు చేయాలి అనే అంశాలపై స్పష్టమైన ప్రణాళిక తమ వద్ద ఉందన్నారు.



# శాంతియుత ఎన్నికలే లక్ష్యం





**ఖమ్మం, మహా:** శాంతియుత ఎన్నికలే లక్ష్యంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతలు నిర్వహించాలని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు. ఏన్కూరు మండలం పరిధిలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం ఏన్కూర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ....గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, మహా:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కారేపల్లిలో పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మూడో విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: కల్లూరు ఏసీపీ



**ఖమ్మం, మహా:** మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సత్తుపల్లి, సత్తుపల్లి రూరల్ మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికల ను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ.. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఆఖరి పోరుకు రెడీ

- నేడు మూడో విడత పోలింగ్
- కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ సామాగ్రి తరలింపు
- ఓటింగ్ కు ఏర్పాట్లు పూర్తి
- రెండు విడతలుగా జరిగిన ఎన్నికలు విజయవంతం





**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఇప్పటివరకు రెండు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. బుధవారం ఏడు మండలాల్లో జరిగే మూడో విడత ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. తుది విడత జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొత్తం 156 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, జూలూరుపాడు గ్రామ పంచాయతీకి సంబంధించిన కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్న కారణంగా ఆ గ్రామపంచా యతీకి ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడ లేదు. ఈ నేపథ్యంలో మొత్తం సర్పంచ్ స్థానాలలో 10 స్థానాలు ఏకగ్రీవంగా ఖరారు అయ్యాయి. మిగిలిన 145 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తుది విడతలో మొత్తం 1,330 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వాటిలో 256 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా నిర్ణయించబడ్డాయి. ఆళ్లపల్లి మండలం అడవి రామవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డు స్థానానికి నామినేషన్ తిరస్కరించబడినందున అభ్యర్థులు లేని కారణంగా మూడవ వార్డు ఇల్లందు మండలం బోయ తండా ఆరో వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 1,071 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తుది విడతలో 1,75,074 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. ఇందులో 85,712 మంది పురుషులు, 89,359 మంది మహిళలు, 3 మంది ఇతరులు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 1,258 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత పారదర్శక నిష్పక్షపాత వాతావరణంలో నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబ డ్డాయి. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. కలెక్టర్ ఓటర్లం దరినీ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక సెన్సిటివ్ హైపర్ సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా గొడవలు సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.

## అనంతారం సర్పంచ్‌కు సత్కారం

### మాజీ ఎమ్మెల్యే తాటి ఆశీస్సులు



**దమ్మపేట ,మహా :** అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లును అనంతారం సర్పంచ్ నునావత్ అనూషాదేవి మంగళవారం కలిశారు. మండలంలోని మందలపల్లి గ్రామంలో ఆయన నివాసంలో కలిసి తాటి ఆశిస్సులు పొందారు. బిఆర్ఎస్ పార్టీ ద్వారా సర్పంచ్ గా విజయం సాధించిన వెంటనే తన అభిమాన నాయకులు తాటి వద్ద ఆశిస్సులు పొందాలనే మంచి ఉద్దేశ్యం తో మాజీ యంపిపి బరగడ కృష్ణ సారధ్యంలో వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ కు ముందుగా మిఠాయిలు తినిపించి ,శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో మాజీ యంపిపితో పాటుగా ఈదుల రాంబాబు , బానోత్ రత్న కిషోర్ , నునావత్ బాబురావు , కొప్పుల రాంబాబు , పద్దం శ్రీను , జర్పుల మధు, నునావత్ నందు , అజ్మీర భరత్ , బరగడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ఆదర్శమైన పాలన అందించాలి

### మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, మహా:** "నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు ఆదర్శవంతమైన పాలన ను అందించాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సూచించారు. మండలం లోని వివిధ పంచాయతీల ' నూతన పాలకవర్గాల సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సర్పంచ్లు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. పంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కొడాలి గోవిందరావు, కోనాయిగూడెం పుల్లమ్మ, తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్, చెరుకుపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## జర్పుల శివ మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం ధర్మతండా గ్రామానికి చెందిన జర్పుల శివ బుధవారం హఠాన్మరణం చెందారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కూసుమంచి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ. హాఫీజుద్దిన్, పెంద్ర అంజయ్య, గుగులోతు కోట్యనాయక్, భద్రునాయక్, సురేష్ నాయక్, కుమార్, నాగేశ్వరరావు, సుమన్, తదితర నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్మతండా వెళ్ళి శివ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం , సానుభూతి వ్యక్తం చేశారు. శివ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.






## పవర్‌లిఫ్టింగ్‌లో సాజీద్‌కి స్వర్ణ పతకం

**మణుగూరు, మహా:** ఈ నెల 13న ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన ఎండి సాజీద్‌ను ఎక్స్ లెంట్ విద్యాసంస్థల యాజమాన్యం మంగళవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండి ఖాదర్, చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్‌లు మాట్లాడుతూ ఎక్స్ లెంట్ పాఠశాలలో విద్యనభ్యసించిన సాజీద్ రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటడం సంస్థకు గర్వకారణమని అన్నారు. సాజీద్ మాతృమూర్తి తమ పాఠశాలలోనే హిందీ ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తుండగా, పవర్‌లిఫ్టింగ్ పోటీలకు ఆయన తండ్రి అబ్బాస్ కోచ్‌గా వ్యవహరించడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే పాఠశాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో సాజీద్ చురుకుగా పాల్గొనేవాడని, క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తి చూపేవాడని తెలిపారు. పవర్‌లిఫ్టింగ్‌లో ప్రతిభను చాటుతూ పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల డైరెక్టర్ యాకుబ్ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు అన్ని విధాలా అండగా ఉంటా

## ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట రావు

**చర్ల, మహా:** సర్పంచ్ లకు అన్ని విధాలా అండగా ఉంటా అని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట రావు అన్నారు. గ్రామపంచాయతీ లు అభివృద్ధి పదంలో పరిగెత్తాలి అంటే సర్పంచులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులంతా గ్రామాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రానున్న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు నకు గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులు కృషి చేయాలన్నారు.కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళి, పోలిన లంక రాజు, ఇర్ప వసంత్, పోట్రూ బ్రహ్మానంద రెడ్డి, నాయకత్వం లో,

చర్ల మండలం లోని కాంగ్రెస్ పార్టీ 10మంది సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్పంచ్ లు కాకా సత్యనారాయణ (సుబ్బంపేట), ఇర్ప ఉమా (సి. కత్తిగూడెం), కుప్పా సత్యవతి(మొగలపల్లి), కనితి రమాదేవి (గొమ్ముగూడెం), చిక్కాల గౌతమి (సత్యనారాయణపురం), తెల్లం లక్ష్మణరావు (కలివేరు), తెల్లం సుజాత(దేవరపల్లి), వజ్జం సింగయ్య (బోదినెల్లి), కనితి రామకృష్ణ (పెద్దపల్లి), కాపుల శారద (కేసాపురం) లనుఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఘనంగాసన్మానించరు. ప్రతి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని కోరారు. సర్పంచ్ లందరికి ఎమ్మెల్యేగా నా వంతు సహాయ సహకారాలు ఉంటుందని తెలియజేశారు. ముమ్మినేని అరవింద్, గుండేపూడి సతీష్,రంపండు, అలవాల బాలు, చల్లకోటి వాసు, కట్ట అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ చట్టం రద్దు కుట్రపై రేపు మహాధర్నా

**ఖమ్మం, మహా:** పేదల పాలిట వరంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశపెట్టడం అత్యంత ఆందోళనకరమని, ఇది పేదల పొట్టకొట్టే చర్య అని ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కేవలం ఒక సాధారణ శాసన ప్రక్రియ కాదని, ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. భారతదేశంలోనే అత్యంత గుర్తింపు పొందిన, హక్కుల ఆధారిత సంక్షేమ చట్టాన్ని బలహీనపరచడమే కాకుండా, ఈ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును, ఆయన విలువలను తొలగించడానికి బీజేపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ఎత్తుగడలు వేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో వచ్చిన ఈ చట్టం ఎంతోమంది గ్రామీణ పేదలకు జీవనోపాధిని కల్పిస్తోందని, అటువంటి చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

# ఉప ముఖ్యమంత్రికి అర్చక సంఘం వినతి



**ఖమ్మం, మహా:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ధూప దీప నైవేద్యం (డి.డి.ఎన్) అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించేలా చట్ట సవరణ చేయాలని ఖమ్మం జిల్లా డి.డి.ఎన్ అర్చక సంఘం ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం మధిర పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో, సంఘం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకుల బృందం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి, తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా సుమారు 7 వేల మంది ధూప దీప నైవేద్యం అర్చకులు పనిచేస్తున్నారని, వారందరికీ సరైన ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వం వెంటనే చట్ట సవరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, గత నాలుగు నెలలుగా వేతనాలు అందక సుమారు 2,626 మంది అర్చకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు ఉప ముఖ్యమంత్రిని కోరారు.

# ప్రయాణికుల సేవలే ఆర్టీసి లక్ష్యం

## తెలంగాణ ఆర్టీసి సీఎండీ వై నాగిరెడ్డి

**మణుగూరు, మహా :** తెలంగాణ ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఆర్టీసి సీఎండీ వై నాగిరెడ్డి అన్నారు. మేడారం పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన మణుగూరు ఆర్టీసి డిపోను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. డిపో ప్రాంగణం, పరిసరాలు, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% మణుగూరు డిపో పరిధిలోని ప్రతి గ్రామానికి ఆర్టీసి బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికుల పట్ల ఆర్టీసి కార్మికులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రయాణికులే డిపోకు లాభదాయకమని స్పష్టం చేశారు. మణుగూరు డిపోను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలని, బస్సులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టి భద్రత, సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు. డిపో సందర్శన సందర్భంగా ఇటీవల సమస్యలపై డిపో ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు సీఎండీని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అనంతరం తెలంగాణ ఆర్టీసి సీఎండీ నాగిరెడ్డిని ఆయన చిన్ననాటి మిత్రురాలు పెంట్యాల శివకుమారి తో పాటు పెంట్యాల వెంకటేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న రోజుల జ్ఞాపకాలను ఇద్దరూ నెమరువేసు కున్నారు. చిన్ననాటి స్నేహితురాలిని మణుగూరులో కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్యాంసుందర్, ఆర్ఎం సరిరామ్, డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య, విఎంఎస్ఓ రవీంధర్, మణుగూరు సీఐ నాగబాబు, డిపో అధికారులు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు కూసుమంచిలో మంత్రి పొంగులేటి పర్యటన

**కూసుమంచి, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు కూడా మంత్రి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్, సీపీఎం అండగా ఉంటుంది

**పినపాక, మహా:** బీఆర్ఎస్ సీపీఎం కూటమి సర్పంచులు గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ...వారికి బీఆర్ఎస్ అధిష్టానం అన్ని విధాల అండగా ఉంటుంది అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి అన్నారు.మండల పరిధి ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు లో మంగళవారం బీ ఆర్ ఎస్,సీపీఎం కూటమి సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రానున్న రోజుల్లో ప్రతి పక్ష పార్టలసర్పంచులపై తీవ్ర ఒత్తిడి వచ్చే అవకాశం ఉందని,బీ ఆర్ ఎస్,సీపీఎం కూటమి సర్పంచులకు బీఆర్ఎస్ అధిష్టానం అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు.




బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత అధికంగా ఉన్నట్లు పంచాయతీ ఫలితాలు తేలిపోయిందని..అది తీవ్ర స్థాయికి చేరకముందే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రతిపక్ష సర్పంచులు సమస్యలను ఎక్కడికక్కడే ఎండగట్టాలి, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్, మండల నాయకులు పోనుగోటి భద్రయ్య, దాట్ల వాసు బాబు, ఉప సర్పంచులు సత్తి బాబు,కిశోర్ ఎంపీటీసీ కాయం శేఖర్,కొండేరు రాము,సీపీఎం జిల్లా నాయకులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, నాయకులు మడివి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పోరులో క్లైమాక్స్

- నేడే ఆఖరి అంకం.. హైటెన్షన్!
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 'తుది' తీర్పు ఎవరిదో?
- ఏజెన్సీ నుంచి మైదానం వరకు పోలింగ్ హీట్.
- 4 లక్షల మంది తీర్పు.. వేల మంది అభ్యర్థుల భవితవ్యం

**ఖమ్మం బ్యూరో, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నరనరాల్లో ఉత్కంఠ రేపుతున్న పల్లె పోరు పతాక స్థాయికి చేరింది. గత కొన్ని రోజులుగా పల్లెల్లో హెూరెత్తిన ప్రచారం, అభ్యర్థుల హామీల పర్వం నేటితో ముగిసి, అసలు సిసలైన 'తుది ఘట్టం' ఆవిష్కృతమైంది. అటవీ ప్రాంతమైన ఏజెన్సీ మొదలుకొని, సత్తుపల్లి వంటి మైదాన ప్రాంతాల వరకు ప్రతి ఓటరు తన తీర్పును బ్యాలెట్ బాక్సులో నిక్షిప్తం చేయడానికి సిద్ధమయ్యాడు. కోర్టు కేసుల ఉత్కంఠ ఒకవైపు, ఏకగ్రీవాల సంతోషం మరోవైపు వెరసి... ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే ఈ తుది విడత ఎన్నికల సమరంపై నేడు ఎండ్ కార్డ్ పడనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. ఇప్పటివరకు రెండు విడతలుగా జరిగిన ఎన్నికలు ఒక ఎత్తైతే, ఇప్పుడు అత్యంత కీలకమైన మండలాల్లో జరుగుతున్న మూడవ విడత ఎన్నికలు మరో ఎత్తు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని మొత్తం 14 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ విడతలో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉండటం గమనార్హం. ఇది ఎన్నికల ఫలితాలపై, ముఖ్యంగా మహిళా అభ్యర్థుల గెలుపుపై గణనీయమైన ప్రభావం చూపనుంది.



# ఆపదలో ఉన్నవారికి జాకాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామం చెందిన షేక్ ఖాసిం అనారోగ్యంతో చికిత్స పొందుతూ నవంబర్ 11 తారీకు మృతి చెందిన విషయం తెలిసిందే అప్పటికే ఆయన తమ్ముడు అన్వర్ కూడా మరణించడంతో,అన్వర్ కి ఇద్దరు పిల్లలు ఉండగా ఆయా కుటుంబాల్ని ప్రస్తుతం ఆబిద గారి వద్దనే నివసిస్తూ జీవనాధారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ధనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఖాసిం మరియు అన్వర్ గారి కుటుంబాలకు జకత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక నెలకి సరిపడే సుమారు 7000 విలువైన రేషన్ సామాన్లు సదాఖా రూపంలో అందజేశారు ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిటెడ్ ముస్లిమ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు అధ్యక్షుడు ఎస్.కె లాల్ మొహమ్మద్ సాబీర్ అలీ, ఎక్బల్ నాగుల్ మీరా రజాక్ నసీర్ తదితరులు పాల్గొన్నారు




# సింగరేణి సీఎండీగా కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ

**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులస్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.



# టిఎన్ టియూసి నాయకుల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**బూర్గంపహాడ్ మహా:** తెలుగు దేశం పార్టీ, టిఎన్టియూసి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యులు, ఐటిసి పిఎస్విడి ఐఎన్ టియూసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సారపాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో సారపాక సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ నాయక్ బరిలో నిలిచారని మిత్రపక్షాలు అందరు గెలుపుకు కృషి చేశారని మిత్రపక్షాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా టిఎన్టియూసి నాయకులపై ధ్వజమెత్తారు. ఈ టీఎన్టియూసి నాయకులు మా కాంగ్రెస్ అధిష్టానానికేమో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తున్నట్లు తెలియజేస్తూనే సదరు కొంత మంది తెలుగుదేశం పార్టీ, టిఎన్టియూసి కార్మిక నాయకులు సారపాకలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ తమ పార్టీ అభ్యర్ది అని చెప్పుకుంటూ ప్రజలను కాంగ్రెస్ కార్యకర్తలను, అయోమయానికి గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని టిఎస్టియూసి నాయకులకు తెలిపారు.



# విద్యార్థులను తీర్చిదిద్దేందుకు శిక్షణ

**సత్తుపల్లి, మహా:** విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంచటానికి, విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధి ధ్యేయంగా"లైన్స్ క్వెస్ట్" నిర్వహిస్తున్నట్లు శిక్షకురాలు కొండపల్లి రేణుక అన్నారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రేణుక మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో...ఇంట్లో, బయట విద్యార్థుల ప్రవర్తనను మెరుగుపరచడం ద్వారా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలనే లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా టీచర్లకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం ,స్నేహ సంబంధాలు, కుటుంబ సంబంధాలు ,లక్ష్యాలు పెంపొందించడానికి రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు జరిగే కార్యక్రమం శిక్షణ కార్యక్రమం వారికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యాక్రమానికి ప్రిసైడింగ్ ఆఫీసర్గా వ్యవహరించిన పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తయారు చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాంతంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ జిఈటి గవర్నర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, జంగా సత్యనారాయణ, పెనుగొండ రమేష్, ప్రిన్సిపల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కళాశాల ముందు మృతదేహంతో నిరసన



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** తన తండ్రి మరణానికి కారణమైన ప్రముఖ కళాశాల డైరెక్టర్ ను వెంటనే అరెస్టు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుమార్తెతో పాటు బంధువులు మంగళవారం కళాశాల ముందు నిరసనకు దిగారు. రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీకి చెందిన దోమల సంగయ్య(48) సోమవారం ఉదయం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ వద్ద కాలినడకన రోడ్డుపైకి నడుచుకుంటూ వస్తున్నాడు. అదే సమయంలో ఆ ప్రాంతం నుంచి కొత్తగూడెంలోని ప్రముఖ కళాశాలకు చెందిన డైరెక్టర్ రోడ్డుపైకి వస్తూ కారుతో ఢీకొట్టాడు. దీంతో ప్రమాదానికి గురైన వ్యక్తి తీవ్ర రక్తస్రావం కావడంతో కళాశాల డైరెక్టర్ తన కారులో వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. అప్పటికి సదరు వ్యక్తి మృతి చెందాడని డాక్టర్ ధ్రువీకరించడంతో ఈ విషయం మృతుడి కుమార్తె బంధువులకు తెలియడంతో కన్నీటి పర్వతమయ్యారు. అయితే తన తండ్రి మృతికి కారణమైన కళాశాల డైరెక్టర్ ను అరెస్టు చేయడంతో పాటు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. కళాశాల ముందు మృతదేహంతో జరిగిన నిరసన కార్యక్రమం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అక్కడికి చేరుకొని పర్యవేక్షణ చేపట్టారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బోదులబండ సర్పంచ్ విజయం



**నేలకొండపల్లి, మహా:** నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కట్టెకోల నాగార్జున మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి నాగార్జునను శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు. ఇప్పటివరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 1505 ఓట్ల మెజారిటీ సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నాగార్జున నిరూపించారని దయాకర్ రెడ్డి ప్రశంసించారు. ఈ ఘన విజయం పాలేరు నియోజకవర్గానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గర్వకారణమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో నాగార్జున ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడాలి గోవింద్ రావు, మీసా నాగేశ్వరరావు, మీసా ముత్తయ్య, పొట్టపింజర రవి, ఎస్.కె. ఖాజామియా, అహ్మద్, అనంతు కాశయ్య పాల్గొన్నారు .

## గ్రామపంచాయతీలో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ



**నేలకొండపల్లి, డిసెంబర్ 16 మహా:** నేలకొండపల్లి మండలం లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది,అత్యధిక జనాభా కలిగిన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందారు. బోదులబండ లో 1505 ఓట్లు మెజారిటీ చెన్నారంలో 596 ఓట్ల మెజారిటీ,రామచంద్రాపురం 410 ఓట్ల మెజారిటీ, రాయగూడెంలో 232 ఓట్ల మెజారిటీ, అప్పలనర్సింహాపురం 302 ఓట్ల మెజారిటీ, బైరవునిపల్లిలో 363 ఓట్ల మెజారిటీ,కొత్త కొత్తూరు 247 ఓట్ల మెజారిటీ,మంగాపురం తండా లో 139 ఓట్ల మెజారిటీ,సుర్దేపల్లి 68 ఓట్ల మెజార్టీ సాధించారు.

## మాజీ ఉద్యోగుల సిఎంపిఎఫ్ సమస్యల పరిష్కారానికి సహకారం




**మణుగూరు, మహా:** మాజీ సింగరేణి ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ సంబంధిత సమస్యల సత్వర పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం తమవంతు పూర్తి సహకారం అందిస్తుందని ఎస్ఓటు జిఎం బి శ్రీనివాస చారి తెలిపారు. మంగళవారం పైలట్ కాలనీ ఎంవిటిసి ప్రాంగణంలో ఏరియా సింగరేణి యాజమాన్యం సహకారంతో సిఎంపిఎఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ జీవనాధారమని పేర్కొన్నారు. వయోభారం, పెన్షన్ నిబంధనలపై అవగాహన లోపం, దూర ప్రాంతాల్లో నివాసం వంటి కారణాలతో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమయానికి అందించలేక ఇబ్బందులు పడే విశ్రాంత ఉద్యోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సిఎంపిఎఫ్ అధికారులను సూచించారు.

# సమస్యాత్మక గ్రామాలకు సందర్శించిన సీపీ

**నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు.. విజయోత్సవాలను అనుమతి లేదు: సీపీ**



**కారేపల్లి, మహా :** మూడో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యలో సింగరేణి మండలంలోని సమస్యాత్మక గ్రామాలను ఖమ్మం సీపీ సునిల్ దత్ మంగళవారం సందర్శించారు. కారేపల్లి, భాగ్యనగర్‌తండా గ్రామాలలో పర్యటించారు. కారేపల్లి హైస్కూల్. భాగ్యనగర్‌తండా ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను సీపీ పరిశీలించారు. ఎన్నికల అధికారులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణ లో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని కోరారు. శాంతియుత ఎన్నికల నిర్వాహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉన్నందున గెలుపొందిన వారి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీపీ వెంట ఖమ్మం రూరల్ ఏసీపీ, సింగరేణి సీఐ సాగర్, ఎస్సై బ్కెరు గోపి, నవిత తదితరులు ఉన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కారేపల్లి, మహా :** గ్రామపంచాయతీ మూడోవిడుత ఎన్నికల జరుగుతున్న సింగరేణి మండలంలో పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ మంగళవారం సందర్శించారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన ఆమె పోలింగ్ అధికారుల హాజరు, సామాగ్రి పంపిణిపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, అధికారులను తరలింతటానికి ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చించారు. పోలింగ్ ఆఫీసర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌లను ఆదేశించారు.





## గ్రామాలను అభివృద్ధి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలి: ఎమ్మెల్యే పాయం

**పినపాక, మహా:** గ్రామాలను అభివృద్ధి చేసి ప్రభుత్వానికి నూతన సర్పంచ్ లు మంచి పేరు తీసుకరావాలి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మణుగూరు ప్రజా భవన్‌లో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పినపాక, పాండురంగాపురం సర్పంచ్ లు అరిగెల అలివేలు,ఈసం భవతి లు ,పినపాక ఉపసర్పంచ్ బోడ తిరుపతయ్య లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ...గ్రామాల్లో ప్రస్తుతం అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. గ్రామాలలో రాజకీయ విబేధాలు చూపకుండా, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. అభివృద్ధి పనుల కు సంబంధించి, తాను ప్రతీ గ్రామానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కొడిరెక్కల సాయి కుమార్, పినపాక కాంగ్రెస్ నాయకులు గొట్టెముక్కుల స్వతంత్ర రెడ్డి,యాకుబ్,ప్రశాంత్, పాండురంగాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

FOLLOW: @ANNTELUGU
17-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
తెలుగు

# నిర్భయంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**కారేపల్లి, మహా :** గ్రామపంచాయతీ మూడోవిడుత ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. మంగళవారం సింగరేణి మండలం కారేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. మూడవ విడత గ్రామాల్లో పోలింగ్ ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. కేంద్రంలో ఆర్.వో లు, పోలింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలన్నారు. డిసెంబర్ 17 న మూడవ విడతలో జిల్లా నందు ఏడు మండలాలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సింగరేణి, ఏన్కూర్ పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎక్కడ తొందరపాటు లేకుండా ఆర్ఓ పూర్తి భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దఅష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీసిఈవో దీక్షారైనా, మండల ప్రత్యేక అధికారులు రాజేశ్వరి, చందన్ కుమార్, సింగరేణి మండల తహసీల్దార్ రమేష్, ఎంపిడివో శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**పినపాక, మహా:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం ఐన సంఘటన మంగళవారంమండల కేంద్రం పినపాక లో చోటుచేసుకుంది. కుటుంబీకులు, ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం పినపాక కు చెందిన దొడ్డ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు మంగళవారం వ్యక్తిగత పని నిమిత్తం బయటకు వెళ్లారు. సాయంత్రం 5 గంటలకు షార్ట్ సర్క్యూట్తో ఇంట్లో మంటలు చెలరేగాయి. దీంతో ఇళ్ళు, ఇంట్లో గృహోపకరణాలు కాలిపోయాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఈ ప్రమాదంలో రూ 50 వేల విలువైన గృహోపకరణాలు, నిత్యావసరాలు, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. పినపాక ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు. ఇల్లు, ఇంట్లోని సామగ్రి కాలిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు విలపించారు. అధికారులు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.



## మణమ్మను సన్మానించిన డిప్యూటీ సీఎం భట్టి


**చింతకాని, మహా:** నాగులవంచ గ్రామంలో వివిసి కళ్యాణ మండపంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చేతుల మీదుగా చింతకాని మండలంలో సీతంపేట గ్రామపంచాయతీ ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఆళ్ల మణెమ్మ శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతకాని మండల నాయకులు. మధిర మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు మత్తేపల్లి నూతన మార్కెట్ . చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు సీతంపేట నాయకులు కొత్తపల్లి బసవయ్య తదితరులు పాల్గొన్నారు

## తుది విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**భద్రాద్రి బ్యూరో, మహా:** జిల్లాలో తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు, అల్లపల్లి, గుండాల, టేకులపల్లి మండలాల్లో తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు ఎన్నికల సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఏడు మండలాల్లో మొత్తం 155 గ్రామపంచాయతీలు, 1,330 వార్డులు ఉన్నాయని తెలిపారు. 155 గ్రామ పంచాయతీలకు గాను రెండు గ్రామపంచాయతీలలో నామినేషన్లు దాఖలు కాలేదని, 8 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని, మిగిలిన 145 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# గనుల రహదారి వెంబడి బొగ్గు పెళ్లలు



**మణుగూరు, మహా:** మణుగూరు ఏరియా సింగరేణి పీకేఓసీ–2, కొండాపురం భూగర్భ గని కార్మికులు విధులకు వెళ్లేందుకు ఉపయోగించే ప్రధాన రహదారి వెంబడి బొగ్గు పెళ్లలు, కంకర, ఇసుక కుప్పలు పేరుకుపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి ఆనుకుని రైల్వే ఫెన్సింగ్ పనులకు సంబంధించిన మెటీరియల్‌ను గుట్టలు గుట్టలుగా పోయడం వల్ల వాహనాల రాకపోకలు అస్తవ్యస్తంగా మారాయి. ముఖ్యంగా రాత్రి షిఫ్టులకు వెళ్లే కార్మికులకు ఈ రహదారి ప్రాణసంకటంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీ క్రషర్ నుంచి బొగ్గు లోడింగ్‌తో వెళ్లే లారీల నుంచి అధికంగా బొగ్గు పెళ్లలు రోడ్డుపై పడుతున్నాయని, మలుపుల వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉందని కార్మికులు చెబుతున్నారు. చీకటి వేళల్లో ఇవి స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యపై ఏరియా టిబిజికెయస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. తను స్వయంగా ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్–2 ప్రాజెక్ట్ ఆఫీసర్ మిక్కిలినేని రమేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రహదారి వెంబడి వేసిన కంకర, ఇసుక కుప్పలు, బొగ్గు పెళ్లల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి సమయాల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా అధికారి సమస్యపై సానుకూలంగా స్పందించారని, తగిన చర్యలు తీసుకుని పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇచ్చినట్లు నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

- మండలంలోని 18 పంచాయతీలకు పోలింగ్
- 180 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 723 పోలింగ్ ,164 మంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ





**సత్తుపల్లి, డిసెంబర్ 16: మహా:** మూడవ దశ స్థానిక ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. మండలంలోని 21 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించవలసి ఉండగా 3 పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో 18 పంచాయతీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. ఈ ఎన్నికలలో 1,83,734 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలోని ఎన్నికల నిర్వహణను 3 జోన్లు,7 క్లస్టర్లు, 180 పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసి 150 మంది పి.ఓ లు,550 మంది ఏ.పి.ఓ లు,23 మంది ఆర్.ఓ లను నియమించినట్టు ఎన్నికల అధికారి తెలిపారు. స్థానిక జే.వి.యర్ డిగ్రీ కళాశాలలో వేదికను ఏర్పాటు చేసి ఎన్నికల పరికరాలను సంబంధిత అధికారులకు పంపిణీ చేసి పూర్తి భద్రతతో తమకు కేటాయించిన గ్రామపంచాయతీలకు తరలించారు.

## పోలింగ్ కేంద్రాల భద్రతపై కల్లూరు ఎ.సి.పి వసుంధర వివరణ..

స్థానిక ఎన్నికల సందర్భంగా గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్టు కల్లూరు ఏసిపి వసుంధర గౌడ్ తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణలో 2 అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, 4 సర్కిల్ ఇన్స్పెక్టర్స్ , 12 సబ్ ఇన్స్పెక్టర్స్ , 145 ఏ.ఎస్.ఐ, కానిస్టేబుల్‌లతో భద్రత పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఓట్లు లెక్కింపు సమయంలో అల్లర్లు జరగకుండా 1 స్పెషల్ స్టికింగ్ పోలీస్ ఫోర్స్, 4 స్టికింగ్ పోలీస్ ఫోర్స్,7 రిమోట్ మొబైల్స్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఏసిపి వసుంధర తెలిపారు.



